# వెరైటీ బెగ్గర్స్

రచన : శ్రీ రాధేయ.

"ఒక వ్యక్తితోపాటు ఒక దేశం బాగుపడాలంటే ముందు మానవుడు సోమరితనాన్ని వదులుకోవాలి" అన్నాడు జాతిపిత. ఈ మాట సత్య దూరం కాదు. నవీన భారత దేశంలో ఆధునిక మానవుడు ముఖ్యంగా సోమరితనానికి బానిసగా తయారవుతున్నాడు. ప్రతి వ్యక్తి కష్టపడి పనిచేయడం నేర్చుకుంటే ఈ దేశ ప్రజలు ఎప్పటికీ పేదవారు కాలేరు. ఆధునిక భారత దేశంలో పేదరికం నిరుద్యోగం ఈ రెండు అపరిష్కృత సమస్యలుగా మిగిలిపోయాయి. బ్రతుకంటె తెలియని బలహీనులూ, బద్ధకస్తులు తాము సులభంగా జీవించే మార్గం కోసం అన్వేషణ సాగిస్తూ వున్నారు, అంతేకానీ 'కష్టంచే మానవుడెన్నడూ పేదవాడు' కాడు అన్న సత్యాన్ని మరిచిపోతున్నాడు. ఈ ఆలోచనలు చేసేవారే యువతరం. యువతరంలో సోమరితనం నానాటికీ అంటుజాడ్యాలలా వ్యాపిస్తూ వుంది. ప్రతి ఒక్కరూ సోమరితననానికి దాసులై వ్యసనాలకు బానిసలై తమవలన ఇటుకుటుంబానికీ అటు దేశానికీ ఎందుకూ కొరగాని వారై పోతున్నారు. వీరిలో మార్పురావాలి! ఈ మార్పు జరిగినప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుంది ప్రతివ్యక్తిలో చైతన్యం కలిగితేనే జాతీయావత్తూ జాగృతమై ఈ దేశపురోగతికి నాందిపలుకుతుంది. బలహీనులూ బద్ధకస్తులూ ఎక్కువగా బిక్షగాళ్ళు, చేబుదొంగలు, దళారులుగా మారిపోయి మనకు జీవితంలో తటస్థపడుతూవుంటారు. వీరిలో మనం రకరకాల బిక్షగాళ్ళను మన నిజ జీవితంలో చూస్తూవుంటాం.

థియేటర్ 'అనిత'లో ఆరోజు మంచిసెంటిమెంటల్ పిక్చర్ రిలీజు అయింది. ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోయినందు వలన కాస్త రిలీఫ్‌గా వుంటుందని రూం లాక్ చేసి బయలుదేరాను. పిక్చర్ కొత్తది అయినందువలన చాలా రష్‌గా వుంది. ఎలాగోకష్టపడి సెకెండ్ క్లాస్ టికెట్టు సంపాదించాను సార్...సార్...చాకులాంటి కుర్రాడు ఒకడు అడ్డుపడ్డాడు ఆదుర్దాగా. ఏమిటన్నట్లు వాడి మొహంవైపు చూశాను.

పదిపైసలుంటే ఇస్తారా టికెట్టుకు తక్కువుందిసార్...అన్నాడు.

అది అర్థింపులా లేదు, ఓ ప్రెండు మరో ప్రెండును బదులు అడిగినట్లుగా వుంది. మనిషిని చూడబోతే ఇరవై ఏళ్ళుకూడా వుండవు దున్నలా వున్నాడు ఏ హోటల్లో నమ్మకంగా పని కుదుర్చుకున్నా నిశ్చింతగా బ్రతుకవచ్చు. కానీ అలా బ్రతకడం వాడికి చేతకాక కాదు, ఇష్టం లేక. అలా అడుక్కోవడంలో వున్నంతహాయి

వాడికి మరెక్కడా లభించదు కాబోలు.

చూడండిసార్! పైపు యిపోతో వుంది అంటూ తొందర చేశాడు. వాడి పార్మాలిటీస్‌ను గురించి ఆలోచనచేస్తూంటె మరోసారి తొందర చేస్తూంటే కాదనలేక ఇచ్చిపంపేశాను.

వెల్తూవెల్తూ మళ్ళీ ఒక్కసారి వెనక్కివచ్చి వాడికోసం చూశాను.

మళ్ళ...అదేమాట...చాలా మందితో పది పైసలు వసూలుచేస్తూనే వున్నాడు వాడు.

ఐదున్నరకల్లా సినిమా వదిలివేశారు.

హోటల్లో టిపిన్ చేసి రూంకు వెళ్ళిపోదామని ఆలోచిస్తూ హోటల్‌కు బయులు దేరాను నెమ్మదిగా.

పూర్తయి కౌంటర్ వద్ద బిల్లుచెల్లించి చిల్లర తీసుకున్నాను.

అయ్యా! ధర్మం చెయ్యండి! అంటూ ఓ ఇద్దరు మధ్యవయస్కులు ఆత్రంగా గిన్నెలు చాచారు.

చూడబోతే వారిద్దరూ కండబలంతో వున్నారు.

మరోవైపు ఇద్దరు ఆడవాళ్ళు వచ్చిపోతున్నోళ్ళను అడ్డగిస్తూనే వున్నారు.

అంతలో ఓ స్నేహితుడు తటస్థపడితే వీరిని గురించి ఆలోచించే వ్యవధి లేక వెళ్ళిపోయాను.

మరుసటిరోజు గోకులాష్టమి!

ఆరోజు వేణుగోపాలస్వామిని వివిధ భంగిమల్లో అలంకరణలు చేస్తారు.

ఆరోజు ఆలయమంతా వచ్చేపోయే జనసందంతో కిటకిటలాడుతూ వుంది. నేనూ మిత్రులందరితో కలిసి వెళ్ళాను.

ఆలయ ముఖద్వారంలోనే బారులు తీర్చి కూర్చున్నారు బిక్షుక సమూహమంతా. పైసలు వెయ్యకుండా వెళ్ళేవారిని కసిగా ముఖాన్నే తిట్టిపోస్తున్నారు వారికి వినిపించేలా. ఆ దేవుని దర్శించుకోవాలంటే ముందు వీరి బాధనుండి రక్షింపబడాలి. దర్శనం పూర్తి చేసుకొని మరో ద్వారం గుండా రావాలి. అటువైపు వెళ్ళితే అక్కడ మరో సమూహం తటస్థ పడుతుంది. వీరిని కాదని బయటకు వెళ్ళే సాహసం సామాన్యుల కుండదు. వీరిలో ఎక్కువ భాగం నడి వయస్సులోపల వుంటారు.

ఆరోజు అర్జంటుగా విజయవాడ వెళ్ళవలసి వచ్చింది. బస్సులో ఎక్కి కూర్చున్నాను. బస్సు నరసరావుపేటలో ఆగగనే ఓ పాతికేళ్ళ ఆడ మనిషి చంకన పసిపాపతో బస్సులో ఎక్కింది. ఎక్కిన వారందరి దగ్గరా టికెట్ వసూలు చేస్తు

తమిళనాడు ప్రభుత్వమువారిచే
అంగీకరించబడినది.
Regd. No. MDU-SSI-23-231-1-02
ఎల్లప్పుడూ...
LOTUS HAND LOOMS MADURAI.
లోటస్ బ్రాండ్
బెడ్ షీట్స్, టవల్స్, దోవతులు,
టర్కీ జక్కార్డ్, టవల్స్ మరియు
నెప్‌కిన్స్‌నే వాడండి!
: తయారించువారు :
లోటస్ టెక్స్‌టైల్స్
18, ఖాన్ పాలయం 4-వ వీధి,
మధురై - 625 009.

న్నాడు కండక్టర్.

ఏమ్మా! నువ్వెక్కడికి వెళ్ళాలి! డబ్బులివ్వు అన్నాడు. మరుమాట్లాడకుండా చేతిలో అర్ధ రూపాయ పెట్టింది.

ఎక్కడికి...అన్నాడు.

విజయవాడ...అంది నింపాదిగా.

అయితే ఇంకా మూడు రూపాయిలివ్వు! అన్నాడు.

నా దగ్గర అంతేవుంది. నాకెవరూ దిక్కులేరు నన్నక్కడికి చేర్చండి! కూలి పని చేసుకొని బ్రతుకడానికి పోతున్నాను అంది విషాదంగా చూస్తూ. కండక్టరు దిగమని ఎంత బ్రతిమాలినా ససేమిలాదిగదు. ప్యాసింజర్ల అందరికీ తనపై సింపతి ఏర్పడేలా అందర్నీ కలియ జూస్తూ ముఖం విషాదభరితంగా పెడుతుంది. చివరకు వీరిద్దరి ఘర్షణ చూడక ప్యాసింజర్లు 'ఆ టిక్కెట్టు లెక్క మేమిస్తాం లెండి." అంటూవూరుకున్నారు.

బస్సు కదిలిపోతుంది. ఆయా వూళ్ళలో పని చూసుకొని ఇలాగే మరోవూరు చేరుకొంటూనే వుంటుంది ఆవిడ.

ఆమెకు తెలుసు ఇదో గారడీ అని.

ఇక పోతే తిరునాళ్ళు జాతర్లలో సరేసరి వీరిగురించి చెప్పనవసరం లేదు. కొందరు మాటల పొందికతో మరికొందరు ఈలపాటల మహిమతో మరికొందరు ధ్వన్యానుకరణలతో మరికొందరు మస్కాలతో తమజీవితాలను హాయిగా గడిపేస్తూ వుంటారు.

అయ్యా! మా అమ్మ చావుబ్రతుకుల్లో వుంది వైద్యం చేయించాలంటే చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు దయచేసి కనికరించండి అంటూ కొడుకు ఒక ఊళ్ళో వసూలు చేస్తుంటే-

స్వామీ! నాకొడుకు కాలువిరిగి బాధపడుతున్నాడు కట్లుకట్టించుకొందామనుకుంటే డబ్బులేదు ధర్మం చెయ్యండి బాబూ అంటూ తల్లి మరో ఊళ్ళో చందా వసూలు చేస్తూ వుంటుంది. నిజానికి వీరిద్దరికీ ఏ రోగమూ వుండదు. నిక్షేపంగా వుంటారు.

మరికొందరు అనాథలమని, పేద విద్యార్థులమని చందా అర్థిస్తూంటారు వారికి కూడా అదొక వెరైటి బెగ్గింగ్.

ఇలా చుస్తూపోతే ఎన్నిరకాలుగానో చలామణి అవుతూపోతూనే వున్నారు దేశంలో.

వీరంతా బ్రతుకడానికి సులభమైన పద్ధతుల్లో ఆలోచనలు చేసూవుంటారు నిరంతరం. అలుపుసొలుపూ లేని జీవితంకోసం, అన్వేషిస్తూ వుంటారు. "కృషితో నాస్తిదుర్భిక్షం" కష్టపడేవానికెప్పుడూ లోటులేదని భావించి ప్రతివ్యక్తి కష్టపడి పనిచేస్తె భారతదేశం భాగ్యదేశం కాకమానదు. కావున యువకులే ఈ సమస్యను పరిష్కరించాలి.



ఎల్లప్పుడూ...

ఒలింపిక్
బ్లూబర్డ్ బనియన్లనే
ఉపయోగించండి.

: తయారించువారు :

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు-638 604